# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు
తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY



## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954



పబ్లిషర్: హైదరాబాద్ సంపుటి : 1 సంచిక : 29 బుధవారం 11- 9-2024 పేజీలు : 4 వెల రూ.- 3


# దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్

- రాష్ట్రాల పన్నుల వాటాను 41 నుంచి 50శాతానికి పెంచాలి
- 16వ ఆర్థిక సంఘం భేటీలో సీఎం రేవంత్ సూచన
- ఫ్యూచర్ స్టేట్‌గా అభివృద్ధి చేస్తున్నాం
- వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం
- దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక భూమి
- రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలి



హైదరాబాద్,సెప్టెంబర్10 **మనవెలుగు**

దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్అని.. మా రాష్ట్రాన్ని ది ఫ్యూచర్ స్టేట్‌గా పిలుస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో జరిగిన 16వ ఆర్థిక సంఘం సమావేశంలో రేవంత్ మాట్లాడుతూ.. దేశంలోనే తెలంగాణ వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని పేర్కొన్నారు. మన దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. బలమైన పునాదులు, చక్కటి ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ... ఆర్థికంగా తెలంగాణ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని అన్నారు. భారీ రుణ భారం తెలంగాణకు సవాల్‌గా మారిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రుణ భారం రూ.6.85 లక్షల కోట్లకు చేరుకుందన్నారు. ఇందులో బడ్జెట్ రుణాలతో పాటు ఆఫ్-బడ్జెట్

- మిగతా 2లో పేజిలో

# రుణాలను రీ-స్ట్రక్చరింగ్ చేయాలి

పన్నుల వాటాను 41 50 శాతానికి పెంచాలి

గత ప్రభుత్వం అప్పులతో వడ్డీల భారం

ఆర్థిక సంఘానికి నివేదించినట్లు భట్టి వెల్లడి



హైదరాబాద్,సెప్టెంబర్10 **మనవెలుగు**

రాష్ట్రానికి భారంగా మారిన రుణాలను రీ-స్ట్రక్చరింగ్ చేయాలని 16వ ఆర్థిక సంఘాన్ని కోరినట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంఘానికి చేసిన విజ్ఞప్తులను ఆయన వెల్లడించారు. కేంద్ర పన్నుల నుంచి రాష్ట్రాలకు వచ్చే ఆదాయం వాటాను 41 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని విన్నవించినట్లు తెలిపారు. కేంద్ర పథకాలను వినియోగించు కోవాలంటే.. కఠినమైన నిబంధనలు విధిస్తున్నారని, ఫలితంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని భట్టి పేర్కొన్నారు. రాష్ట్రాలు తమ అవసరాలకు అనుగుణంగా కేంద్ర ప్రాయోజిత పథకాలు వినియోగించు కునేలా స్వయం ప్రతిపత్తి కల్పించాలని కోరినట్లు తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ ఆర్థిక అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం వెంటనే సహాయం అందజేయాలని మల్లు భట్టి విక్రమార్క కోరారు. పన్నుల నుంచి రాష్ట్రానికి వచ్చే ఆదాయం వాటాను 41 శాతానికి నుంచి 50 శాతానికి కేంద్రం పెంచాలని అడిగారు. ప్రజా భవన్‌లో 16వ ఆర్థిక సంఘం సమావేశం మంగళవారం జరిగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల జీతాలకంటే

మిగతా 2వ పేజీలో

## పెంటపల్లిలో ఒక్కరికీ రుణమాఫీ కాలేదు



2లో

ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టిన కెటిఆర్

## సుపరిపాలన పోయి..బుల్‌డోజర్ పాలన వస్తోంది



2లో

బలహీన వర్గాలపైనే మీ ప్రతాపమా రేవంతన్న
బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆగ్రహం



2లో

## బాధితులకు అండగా చంద్రబాబు చొరవ

బీమా కంపెనీలతో సింగిల్ విండో

వరదబాధితులకు త్వరగా క్లెయిమ్‌ల పరిష్కారం

# మోసాలు ఎండగడుతున్నందుకే అక్కసు

- యూ ట్యూబ్ ఛానెళ్లపై రేవంత్ అసహనం అందుకే- మండిపడ్డ ఎమ్మెల్యే హరీష్ రావు



మహబూబ్‌నగర్‌సెప్టెంబర్10 **మనవెలుగు**

గ్రెస్ ప్రభుత్వం మోసాలను ఎండగడుతున్నందుకే యూట్యూబ్ చానెళ్లపై సీఎం రేవంత్ రెడ్డి అక్కసు వెళ్లగక్కుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి యూట్యూబ్ చానెళ్లను తక్కువ చేసి మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు హరీశ్‌రావు తెలిపారు. జడ్చర్లలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. య్యూట్యూబ్ ఛానెళ్లను తక్కువ చేసి మాట్లాడటం విడ్డూరం.. వారిని నమ్ముకొని

# పార్టీ ఫిరాయింపులపై బిఆర్ఎస్ నీతి వాక్యాలు

- వారు మొదలు పెట్టిన పని గురించి వారే విమర్శలా
- దోచుకున్నది దాచుకోవడానికే కెటిఆర్ యూఎస్ టూర్
- మండిపడ్డ ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్



హైదరాబాద్,సెప్టెంబర్1 **మనవెలుగు** బీఆర్ఎస్ చేస్తే సంసారం.. మేం చేస్తే వ్యభిచా రమా.. అంటూ ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రశ్నిం చారు. బీఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మె ల్యేల అంశంపై శాసన సభాపతి నిర్ణయం తీసుకోవాలంటూ హైకోర్ట్ ఆదేశించిన నేపథ్యంలో ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేలు పార్టీ మారిన విషయంపై మాట్లాడుతూ.. నేను రూల్ ప్రకారమే ఎంపీగా పోటీచేశాను. బీఆర్ఎస్ వాళ్లు మాకు రూల్స్ చెప్తారా?. అనర్హత గురించి మాట్లాడే నైతిక

మిగతా 2లో

# హేమ కమిటి నివేదికపై ఏం చర్యలు తీసుకున్నారు

మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏం చేశారు

నాలుగేళ్లుగా ఖాళీగా కూర్చున్నారా..

కేరళ సర్కార్‌కు హైకోర్టు అక్షింతలు



తిరువనంతపురం,సెప్టెంబర్10 **మనవెలుగు** : హేమ కమిటీ రిపోర్ట్ గత కొన్ని రోజులుగా మలయాళ చిత్ర పరిశ్రమను కుదిపేస్తోంది. ఎంతోమంది నటీమణులు చిత్ర పరిశ్రమలో తాము ఎదుర్కొన్న పరిస్థితులను బయటకు వెళ్లగక్కుతున్నారు. ఈ తరుణంలో కేరళ హైకోర్టు, రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేసింది. మలయాళ చిత్ర పరిశ్రమలో లైంగిక వేధింపులను ఆ కమిటీ బయటపెట్టిన తర్వాత కూడా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మీరు ఏం చేస్తున్నారని ప్రశ్నించింది. నాలుగేళ్ల

మిగతా 2వ పేజీలో

## దేశాభివృద్ధిలో సైబర్ సెక్యూరిటీ కీలక భూమిక

- సైబర్ నేరాలనిరోధానికి కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక
- ఐదేళ్లలో 5 వేల సైబర్ కమాండోలకు శిక్షణ
- సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ఆవిర్భావోత్సవంలో అమిత్ షా



వివరాలు 2లో

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు · తెలుగు దినపత్రిక
బుధవారం 11
సెప్టెంబర్2024

## పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్



నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 10 :
అనుముల మండలం, రామడుగు గ్రామానికి చెందిన తరి శ్రవణ్ మాతృమూర్తి సతీమణి తరి దేవమ్మ అనారోగ్యం కారణంగా మరణించడం వలన వారి నివాసానికి వెళ్లి వారి పార్థివదేహానికి పూలమాల వేసి, నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్, పట్టణ యూత్ అధ్యక్షులు పగడోజు సైదాచారి,మాజీ సర్పంచ్ వెంకటరా మిరెడ్డి, ఉప సర్పచ్ రాజ్పాల్,శివ కుమార్,ఉప్పరి వెంకటే శ్వర్లు, ఉప్పరీ శరత్ బాబు, శ్రీను, మహేష్, కడారి లింగయ్య, నర్సిరెడ్డి,తరి వెంకటయ్య, మల్లేశం, మైసయ్య, వి వి కె సైదులు,గుండెబోయిన భాస్కర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే



నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 10 :
హాలియా పట్టణం, ఇబ్రహీంపేట 1వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఆవుల వెంకన్న గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించారు వారికి భారత రాష్ట్ర సమితి పార్టీ యొక్క క్రియాశీలక సభ్యత్వం పొందడం వలన వారికి మంజూరైన బి ఆర్ ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ మరియు రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజేందర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు 2,00,000/- (రెండు లక్షల రూపాయల) చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, కోఆప్షన్ మెంబర్ చాపల సైదులు, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్,మార్కెట్ మాజీ డైరెక్టర్ సురభి రాంబాబు, మర్రి మహేష్, నల్లమోతు శంకర్, గోగు వీరశేఖర్, మర్రి మధు, గోపనబోయిన నందు,నల్లబోతు మధు,గోపెనబోయనా లక్ష్మయ్య,ఎల్లావుల జగదీష్, ఆవుల శ్రీకాంత్, గోగు నితిన్ అనుముల అనిల్,గోగు అచ్చయ్య,చిత్రం రవి,అనుముల రమేష్, కిషోర్ పాతనబోయిన మహేష్, తిరుమల కోటయ్య,గోపిశెట్టి సత్యనారాయణ, గౌస్ ఖాన్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఉసురు తాకి రాష్ట్ర ప్రభుత్వం ఊడ్చుకపోక తప్పదు

- మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్



నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 10 :త్రిపురారం మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వం చెబుతున్నట్టు మాకు రెండు లక్షల రుణమాఫీ రాలేదని మాజీ ఎమ్మెల్యే తో సమస్యను చెప్పుకున్న రైతులు.

మీడియాతో నోముల భగత్ కుమార్ మాట్లాడుతూ..హామీల అమలు, జనరంజకమైన పాలన చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం ప్రజాపాలన పేరుతో రాష్ట్ర ప్రజలను దగా చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో రైతులందరికీ ఆగస్టు 15 కల్లా రెండు లక్షల రుణమాఫీ చేశామని ముఖ్యమంత్రి చెప్పడం విడ్డూరంగా ఉంది రాష్ట్రంలో ఏ గ్రామంలో కూడా పూర్తిగా రుణ మాఫీ అయిన దాఖలాలు లేవు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి ఓట్లు వేసినందుకు ఇప్పుడు రైతులు రుణమాఫీ కోసం హరిగోశ పడుతున్నారు. రెండు లక్షల రుణమాఫీ పై అధికారులు సమాధానం చెప్పరు తమ గోడు చెప్పేందుకు వెళ్దామంటే ఎమ్మెల్యే అందుబాటులో ఉండడు ఖరీఫ్ సీజన్ ముగిసిపోతున్నప్పటికీ నేటికి రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వడం లేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కింటాకు 500 రూపాయల బోనసిస్తామన్న నాయకులు తర్వాత సన్నబియ్యానికి బోనస్ ఇచ్చి దొడ్డు ధాన్యం పండించిన రైతులకు మొండి చేయి చూపారు. ఎన్నికల ముందు హామీలు ఇవ్వడం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను మోసగించడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలు దగాచేస్తుంది స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# గణేష్ నవరాత్రులు ప్రశాంత నిర్వహణలో సాంకేతిక పరిజ్ఞానం

- జిల్లాలో సుమారు 2791 గణేష్ విగ్రహాల ఏర్పాటు
- మండపాలన్నింటిని జియో ట్యాగ్ చేసిన పోలీసులు

పెట్రోలింగ్ తో నిరంతర పర్యవేక్షణ



జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 09 :వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల వద్ద నిర్వాహకులు నిబంధనలు పాటించాలని, వినాయక మండపాలు వద్ద అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు .జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో జరిగేలా ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని అన్నారు. గణేష్ మండపాల అనుమతులను ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఇప్పటికే సూచించిన జిల్లా పోలీసులు అందుకు అనుగుణంగా ప్రతి మండపం యొక్క సమగ్ర సమాచారాన్ని ఒక్క క్లిక్ తో అందుబాటులోకి తీసుకువచ్చేలా పరిజ్ఞానాన్ని వాడుతోంది. జిల్లా వ్యాప్తంగా 2791 వరకు ఈ సంవత్సరం వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు. వీటన్నిం టికి ఇప్పటికే జియో ట్యాగ్ చేయటం జరిగింది. జియో ట్యాగ్ చేసిన మండపాలను క్లిక్ చేస్తే మండపానికి సంబందించిన పూర్తి వివరాలు అందులో కనిపించేలా చర్యలు చేపట్టారు అంతే కాదు ఆ మండపం వద్దకు ఎలా వెళ్లాలి, ఏదైనా జరిగినప్పుడు త్వరగా ఆ ప్రాంతానికి చేరుకోవాలి అనేది సైతం మ్యాప్ తో సహా కనిపించే విధంగా గూగుల్ మ్యాప్ తో యాప్ ను అనుసంధానించారు . ఏ మండపం వద్దనైనా ఘర్షణ జరిగినట్లుగా సమాచారం వస్తే ఆ మండపం అడ్రస్ వెతకావాల్సిన అవసరం లేకుండా జియో ట్యాగింగ్ ద్వారా కేవలం 5 నుండి 10 నిమిషాల వ్యవధిలో పోలీసులు అక్కడికి చేరుకో వడం, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు.

**పెట్రోలింగ్ వాహనాలతో నిరంతర పర్యవేక్షణ...**

జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ ల పెట్రోలింగ్ వాహనాలు, బ్లూ కోట్స్ వాహనాలతో రాత్రి, పగలు గణేష్ మండపాలతో పాటు అన్ని ప్రాంతాలను పర్యవేక్షిస్తున్నామని ఎస్పీ గారు వివరించారు. జిల్లాలో నవరాత్రుల సందర్భంగా ఎలాంటి ఘట నలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకో వడమే కాకుండా ప్రతి మండపం వద్ద విధిగా సిసి కెమెరాలు అమర్చుకునే విధంగా మండపాల నిర్వాహకులలో అవగాహన కల్పించామని అన్నారు. ప్రజలంతా పోలీసులకు సహకరించాలని, గణేష్ నవరాత్రులు, నిమజ్జనం నిర్వహించుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తుల సంచారం లాంటి సమాచారాన్ని బాధ్యత కలిగిన పౌరులుగా పోలీసులకు తెలియపర్చాలని ఎస్పీ కోరారు.

# కేంద్రంలోని మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను పర్యవేక్షించిన మాజీ ఎమ్మెల్యే



నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 10 : సందర్శన కోసం మోడల్ స్కూల్ వెళ్లిన సమయంలో విద్యార్థులు పుస్తకాలు పట్టాల్సిన చేతులతో టింకెలు పారలతో కనిపించడం వలన పాఠశాల ఉపాధ్యాయుల పై అసహనం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో విద్యార్థులకు నూతన భవనాన్ని ఏర్పాటు చేయించిన దివంగత మాజీ శాసనసభ్యులు నోముల నర్సింహ య్య కలను సహకారం చేసిన తనయుడు మాజీ ఎమ్మెల్యే నోముల భగత్. పాఠశాల సమస్యలపై అధికారులతో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ మాట్లాడుతూ..పాఠశాలలో విద్యార్థులు ఆడుకునేందుకు క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని అధికారులను కోరడం జరిగింది. పిల్లలు రాత్రిపూట నిద్రపోవడానికి 250 మంది పిల్లలు ఉంటే పది రూమ్స్ ఉండడం వలన పిల్లలు నిద్రపోవడానికి ఇబ్బంది కలుగుతుంది. అందువలన వారికి మరో 10 రూములు నిర్మించాలని కోరడం జరిగింది. వర్షాకా లం సమయంలో విద్యార్థులు నడవడానికి దారి సరిగా లేకపోవడంతో పిల్లలు ఇబ్బంది పడుతుండడం వలన దారి సరి చేయవలసిందిగా కోరడం జరిగింది.

ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ చైర్మన్ కామర్ల జానయ్య,మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి,పాక్స్ వైస్ చైర్మన్ గుండెబోయినా వెంకన్న అనుముల మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్,మండల అధికార ప్రతినిది పామోజు వెంకట చారి, జంగిలి శ్రీను,మాజీ సర్పంచ్లు చిమట మట్టయ్య,గంగాధర్ నాయకులు బైరం కృష్ణ,హాలియా పట్టణం యూత్ అధ్యక్షు లు పగడోజు సైదా చారి,ఎల్లయ్య, శ్రీను, మార్కెట్ మాజీ డైరెక్టర్ రవి, ఎస్.కె సయ్యద్, ఆలేటి శ్రీను,బాల రాములు, రాఘవులు, బిక్షం తదితర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో భూమి, భుక్తి, విముక్తికై ఉద్యమించాలి

## సిపిఎం నేతలు



నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 10 : తెలంగాణా సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో భూమి, భుక్తి, విముక్తికై తదితర ప్రజాసమస్యలపై ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్యలు పిలుపునిచ్చారు. మంగళవారం నాడు స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సభ జరిగింది. ముఖ్యఅతిధిగా పాల్గొన్న తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య లు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని భాజపా హిందూ ముస్లిం పోరాటంగా వక్రీకరించడాన్ని తీవ్రంగా ఖండించారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట మంతా వెట్టిచాకి దున్నేవాడికి భూమి కావాలని డిమాండ్తో సాగిందన్నారు. నాటి వీరతెలంగాణ స్ఫూర్తితో సమస్యలు లేని తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమిం చాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కార్యచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఇటీవల కురిసిన వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం పరామర్శించి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కోరారు. వ్యవసాయ పెట్టుబడుల సహాయం కోసం ప్రభుత్వం వెంటనే రైతు భరోసా నిధులను విడుదల చేయాలని కోరారు. రుణమాఫీలో భాగంగా 2 లక్షలు మాఫీ గాని వారికి వెంటనే మాఫీ అయ్యేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. మురికి కాలువలుగా మారిన అన్ని రకాల రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయాలని అన్నారు. రోడ్లు మురికి కాలువలు మారడంతో ప్రజలకు పెద్ద ఎత్తున విష జ్వరాలు వస్తున్నాయని, అన్ని రకాల విష జ్వరాలను ఆరోగ్యశ్రీలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయే త్పత్తులకు అయ్యే ఖర్చులు పెరగడం, దిగుబడి రాకపో వడం, ప్రభుత్వ మద్దతు ధరలు లేకపోవ డంతో తీవ్రమైన అప్పుల ఊబిలోకి కూరుకుపోయారని గుర్తు చేశారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అన్ని శాఖలలో ఖాళీగా వున్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని అన్నారు. నాటి జాగిర్దారు, భూస్వామ్య వ్యవస్థకు, న్యెజామ్ నవాబుకు వ్యతిరేకంగా జరిగిన మహత్తర సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్పోరేటు చేతిలో కీలుబోమ్మలుగా ప్రధానమంత్రి పనిచేస్తున్నారని విమర్శించారు. దేశంలో ప్రజలకు కనీస మౌళిక సౌకర్యాలను కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందారని విమర్శించారు. నిత్యావసర వస్తువులు ధరలు పెరగడంతో మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ఉందన్నారు. ప్రవేటు కంపెనీలను, కార్పోరేట్ పెద్దలను ప్రోత్సహిచడానికే ధరలను పెంచుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బండ శ్రీశైలం, సయ్యద్ హాశం, సిహెచ్ లక్ష్మినారాయణ, ఎం.డి. సలీమ్, పి. నర్సిరెడ్డి, గంజి మురళీదర్, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, నలుపరాజు సైదులు, మన్నెం బిక్షం, కోట్ల అశోక్ రెడ్డి, బోల్లు రవీంద్ర కుమార్, ధనుంజయ్, సలివొజు సైదాచారి, బూతం అరుణకుమారి, గాదె నర్సింహ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
మంగళవారం 10 సెప్టెంబర్2024

## వీరనారి చాకలి ఐలమ్మ స్పూర్తితో భూమి, భుక్తి, విముక్తికై ఉద్యమించాలి

### మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి



నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 10 : తెలంగాణ సాయుధ పోరాట వీరమహిళ చాకలి ఐలమ్మ.. వర్ధంతి సందర్భంగా.. సాగర్ రోడ్డులోని.. ఐలమ్మ విగ్రహానికి.. నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి పూల మాలలు వేసి నివాళు లర్పించారు.. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ పోరాటం లో.. వారు చూపిన తెగువ ధైర్యసాహసాలు భావితరాలకు స్ఫూర్తిని కలిగిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కటికం సత్తయ్య గౌడ్, మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యులు కొండూరి సత్యనారాయణ, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్,మాజీ కౌన్సిలర్ మిర్యాల యాదగిరి, చెన్నయ్య,కోనేటి నర్సింహా,పగిల్ల సైదులు, భీమనపల్లి నగేష్ వెంకన్న బడుపుల శంకర్, ఏ గణేష్ తగుళ్ల శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పించిన బీజేపీ రాష్ట నాయకులు

నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 10 : తెలంగాణ విరవనిత, తెలంగాణ సాయుధ రైతంగా పోరాట యోధురాలు శ్రీ చిట్యాల (చాకలి) ఐలమ్మ 39 వ వర్ధంతి కార్యక్రమంన నల్లగొండ జిల్లా కేంద్రం సాగర్ రోడ్డు లోని రజక భవనం వద్ద బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు గారు పాల్గొని పూల మాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతంగా ఉద్యమం లో ఐలమ్మ పోరాటం విరోచ్ఛితమైనది నిజం తొత్తులుగా ఉన్నా దొరల ఆగదాలను నిలవరించి భూమికోసం భుక్తి కోసం పోరాటం చేసి లక్షల ఎకరాల భూములను దొరల నుండి విముక్తి చేసి పేదలకు అప్పిగించడం లో రైతంగా పోరాటం లో ఆమెది గొప్ప విజయం అని మలి దశ తెలంగాణ ఉద్యమం లో ఆమె పేరు ఒక నినాదంగా స్ఫూర్తి నిచ్చి రాష్ట్ర ఏర్పాటు లో కీలకంగా ఉంది అని,నేటి సమాజం ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలు, మహిళాలు ఆమె స్ఫూర్తి తో ముందుకు పోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు లకడాపురం వెంకటేశ్వర్లు, ఐతారాజు లక్ష్మణ్,ధమానూరి శ్రీను శేఖర్ మల్పరాజు నర్సింహా, అమనగంటి వెంకన్న, భీమనపల్లి నగేష్, దుర్గ, యాదమ్మ,బీసీ, రజక, సంఘల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వినాయక చవితి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 10 : నాగార్జునసాగర్ సమ్మక్క సారక్క పుష్కర ఘాట్ వద్ద వినాయక నిమజ్జనానికి నూతనంగా ఏర్పాటు చేసిన స్థలాన్ని పరిశీలించి, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు సూచించిన నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, ఈ సందర్భంగా నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బీసన్న నిమజ్జనం ఏర్పాట్లకు తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యే జైవీర్ రెడ్డికి వివరించారు ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బిసన్న ఎస్సై సంపత్ గౌడ్ పెద్దవూర ఎస్సై వీరబాబు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ, కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ కాంగ్రెస్ నాయకులు రంగారెడ్డి పగడాల నాగరాజు, విక్రమ్, షేక్ కాసిం స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వస్త్ర నిల్వలను కొనుగోలు చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలి

### బకాయిల విడుదల పట్ల హర్షం



నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 10 : చేనేత కార్మికుల దగ్గర, సహకార సంఘాల దగ్గర పేరుకుపోయిన వస్త్రాల నిల్వలను ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురలీధర్ డిమాండ్ చేశారు. మంగళవారం దొడ్డి కొమరయ్య భవన్లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. .ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీనీ ముఖ్యమంత్రి లలిత కళాతో రణం లో ఆవిష్కరణ సందర్భంగా చేనేత రంగంలో అనేక పోరాటాలు నిర్వహించిన సంఘాల నాయకులను ఆహ్వానించకుండా చేనేత పై అవగాహన లేని సంఘాల నాయకుల ను పిలవడం విచారకరమని అన్నారు. ముఖ్యమంత్రికి చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు సంక్షేమ పథకాల కొనసాగింపు త్రిఫ్ట్ పండు, చేనేత మిత్ర, నేతన్నా బీమాల అంశాలపై అవగాహన కల్పించడంలో హాజరైన సంఘ నాయకులు విఫలమయ్యారని అన్నారు. చేనేత కార్మికులకు నేతన్నులకు 30 కోట్లు రుణమాఫీ 280 కోట్ల బకాయిల విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రుణమాఫీ సుమారు 70 కోట్లు ఉంటుందని 30 కోట్లు మాత్రమే ప్రకటించారని సహకార సంఘాల, వ్యక్తిగత రుణాలు పూర్తి రుణ మాఫీ చేయాలని కోరారు. మార్కెట్ లేక నేసిన వస్త్రాల నిలువలు గుట్టలుగా పేరుకుపోయాయని వాటిని ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల తరహాలో కొనుగోలు చేసి చేనేత కార్మికులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. త్రిఫ్ట పండు పథకాన్ని 40 శాతం యారన్ సబ్సిడీ నీ కొనసాగించాలని కోరారు. పవర్లూమ్ కార్మికుల గురించి ముఖ్యమంత్రి ఎలాంటి ప్రకటన చేయకపోవడం సరికాదని అన్నారు పవర్లూమ్ కార్మికులకు వర్కర్ టు ఓనర్ పథకాన్ని వర్క్ షెడ్డు తో కలిపి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 10 లక్షల ఆర్థిక సహకారం ఇతర సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని ముఖ్యమంత్రిని కోరారు సంఘం ఆధ్వర్యంలో త్వరలో ముఖ్యమంత్రిని కలిసి చేనేత పవర్ లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు అమలు చేయవలసిన సంక్షేమ పథకాలు వివరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కందగట్ల గణేష్ తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కోశాధికారి గంజి నాగరాజు, చేనేత కార్మిక సంఘం నాయకులు కర్నాటి శ్రీరంగం, గడ్డం దశరథ, రాపోలు వెంకన్న, ఆలుగొండ మధు తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించిన జిల్లా కలెక్టర్



జగిత్యాల / పెగడపల్లి ( మన వెలుగు ) సెప్టెంబర్ 10 పెగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జ్వరాలు ప్రబలుతున్న వేళ వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ తనిఖీలలో భాగంగా ఇన్ పేషెంట్ మరియు ఔట్ పేషెంట్ విభాగాలను సందర్శించి, పేషంట్లను వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. మలేరియా టైఫాయిడ్ మరియు చికెన్ గున్యా వ్యాధులకు పరీక్షలు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోనే నిర్వహించాలని డెంగ్యూ పరీక్షల కొరకు టీహబుకు పంపించవలసిందిగా సూచించారు. జ్వరాలతో ఇబ్బంది పడుతున్న గ్రామాలలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని వైద్య అధికారికి సూచించారు మందుల నిల్వలు స్టాక్ రిజిస్టర్ ప్రకారం ఉన్నాయా లేవా అని చూశారు. అవసరమైన మందులను డిస్ట్రిక్ట్ డ్రగ్ స్టోర్ నుంచి తెప్పించుకోవాల్సిందిగా ఆదేశించారు. వీరి వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సమీయుద్దీన్,జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, పెగడపల్లి ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ మహేందర్, మండల వైద్యాధికారి డాక్టర్ నరేష్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్

### – 12 కిలోల గంజాయి, రెండు ద్విచక్ర వాహనాలు 5 మొబైల్ ఫోన్స్ స్వాధీనం

### – విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ










జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 10 : అంతరాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 12 కిలోల గంజాయి, రెండు ద్విచక్ర వాహనాలు 5 మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో నింధితులను వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అశోక్ వెళ్లండించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. కొడిమ్యాల మరియు అతని సిబ్బంది కలిసి మంగళవారం పూడూర్ గ్రామం శివారులో జాతీయ రహదారి పక్కన ఐదుగురు వ్యక్తులు ఏ1 నుండి ఏ4 వరకు గుమిగూడినట్లు సమాచారంతో అక్కడికి వెళ్లి వారిని పట్టుకున్నారు.

వారి వద్ద నుంచి 12 కిలోల గంజాయి, రెండు బైక్‌లు, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని కొడిమ్యాల పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. నిందితులు ఏ1 నుంచి ఏ3, ఏ6 లు పూడూర్ గ్రామానికి చెందినవారు కాగా, ఏ4 గౌరాపూర్ గ్రామానికి మరియు ఏ5 ధరూర్‌కు చెందిన వారు. వీరంతా గంజాయి వినియోగానికి బానిసలై సులువుగా డబ్బు సంపాదించేందుకు అలవాటు పడ్డారు. ఈ క్రమంలో ఆంధ్రా–ఒరిస్సా బోర్డర్ గ్రామాల్లో గంజాయి లభ్యమవుతున్నట్లు తెలిసింది. అక్కడి నుంచి గంజాయిని తీసుకురావాలని అందరూ కలిసి ప్లాన్ చేసుకున్నారు. ఏ1 నుండి ఏ5 ఒక్కొక్కరి 7,000 మరియు ఏ6 రూ.10,000 అందించారు. 2- సెప్టెంబర్–2024 న ఏ1 మరియు ఏ2 బైక్‌పై ఏవోబి గ్రామానికి వెళ్లి 43,000 చెల్లించి, అక్కడ గుర్తు తెలియని వ్యక్తి నుండి 16 కిలోల గంజాయిని సేకరించారు. వారు 3 సెప్టెంబర్–2024న పూడూర్ గ్రామానికి తిరిగి వచ్చి, పూడూర్ గ్రామ శివార్లలోని పొదల్లో గంజాయి సంచులను దాచిపెట్టారు. ఇందులో నుండి 4 సెప్టెంబర్–2024 న ఏ6, రెండు బస్తాలు అంటే 4 కిలోల గంజాయి తీసుకుని హైదరా బాద్‌కు వెళ్లాడు. జగిత్యాల కరీంనగర్ ప్రధాన రహదారి పక్కన ఉన్న పూడూర్ గ్రామ శివారు వద్ద ఏ1 నుండి ఏ5 వరకు మిగిలిన గంజాయిని 12 కిలోలు పంచు కోవడానికి సమావేశమయ్యారు. గంజాయి సరఫరా, వినియోగాన్ని సమూలంగా నిర్మూలించడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడంతో పాటు సమాచార వ్యవస్థను మరింత భలోపేతం చేశాము అన్నారు . గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించిన సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు తెలిపారు. పల్లెల్లో ర్యాలీలు, సదస్సులు నిర్వహించి డ్రగ్స్ అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా సరిహద్దుల్లో కట్టుదిట్టమైన నిఘాతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న ఎస్.ఐ సందీప్, కొడిమ్యాల , హెడ్ కానిస్టేబుల్ రాజయ్య , కానిస్టేబుల్ లు తిరుమల్ ,రాజు ,వినోద్, మల్యాల సీ.ఐ నీలం రవి, డి.ఎస్.పి. రఘుచందర్, డిఎస్పీ, జగిత్యాల్ లను జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అభినదించి నగదు రివార్డ్ అందజేసారు.